గ్రూప్ - 2 కరెంట్ అఫైర్స్ స్పెషల్

జూన్ 2011 - జూన్ 2012

రాష్ట్రీయం

- బీసీ రిజర్వేషన్ల గడువును రాష్ట్ర ప్రభుత్వం జూన్ 1 నుంచి మరో పదేళ్లపాటు పొడిగించింది.
- వెంకటగిరి చీరలకు భౌగోళిక గుర్తింపు (జియోగ్రాఫికల్ ఐడెంటిఫికేషన్) దక్కింది. ఇది జీఐ గుర్తింపు పొందిన 18వ భారతీయ ఉత్పత్తి.
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్‌గా నాదెండ్ల మనోహర్(కాంగ్రెస్), డిప్యూటీ స్పీకర్‌గా మల్లు భట్టి విక్రమార్క(కాంగ్రెస్) ఎన్నికయ్యారు.
- ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్నత, సాంకేతిక విద్యా శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా నియమితులయ్యారు. చివరిసారిగా 1994లో కోనేరు రంగారావు డిప్యూటీ సీఎంగా వ్యవహరించారు. 1960-62 మధ్య కె.వి. రంగా రెడ్డి తొలిసారి రాష్ట్రానికి ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఈయన పేరిటే రంగారెడ్డి జిల్లాను ఏర్పాటు చేశారు.
- ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎంప్లాయిమెంట్ ఆర్డర్ 1975లోని 14 (ఎఫ్) నిబంధనను తొలగిస్తూ రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ ఆగస్టు 12న ఉత్తర్వులు జారీ చేశారు. 14 (ఎఫ్) తొలగింపుతో హైదరాబాద్ ఫ్రీజోన్ కాకుండా ఆరో జోన్‌లో భాగంగా ఉంటుంది.
- ఆంధ్రప్రదేశ్‌లో రైతులు చేపడుతున్న పంట విరామంపై అధ్యయనానికి రాష్ట్ర ప్రభుత్వ మాజీ చీఫ్ సెక్రటరీ మోహన్ కందా నేతృత్వంలో ఒక కమిటీని నియమించింది.
- ఏపీ ట్రాన్స్‌కోకు 2011 సంవత్సరంలో అత్యుత్తమ పనితీరు కేటగిరీలో 'ఎనర్టీయా' జాతీయ పురస్కారం లభించింది.
- హైదరాబాద్‌లో జరిగిన 17వ అంతర్జాతీయ బాలల చిత్రోత్సవం నవంబర్ 20న ముగిసింది. ఈ సందర్భంగా అందజేసిన అవార్డుల వివరాలు..

  అంతర్జాతీయ విభాగం: ఉత్తమ చిత్రం(బంగారు ఏనుగు అవార్డు): మీడో (ఇరాన్); ఉత్తమ దర్శకుడు: విబేకే మౌశ్యా (లాస్ట్ ఇన్ ఆఫ్రికా);

  జాతీయ విభాగం: ఉత్తమ చిత్రం: చిల్లర్ పార్టీ; ఉత్తమ దర్శకుడు: ఉమేష్ వినాయక్ కులకర్ణి(విహార్)

- విద్యుదుత్పత్తి రంగంలో ఉత్తమ పనితీరును కనబరిచినందుకుగాను 2011 సంవత్సరానికి ఏపీజెన్‌కోకు 'ఇండియా పవర్ అవార్డు' లభించింది.
- రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్‌గా జస్టిస్ నిస్సార్ అహ్మద్ కక్రూ నియమితులయ్యారు. హెచ్‌ఆర్‌సీ చైర్మన్ పదవీకాలం ఐదేళ్లు/70 ఏళ్ల వయసు.
- స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన గస్తీ నౌక 'ఇన్‌షోర్ పెట్రోల్ వెసల్(ఐపీవీ)రాణి అబ్బక్క'ను జనవరి 20న విశాఖపట్నంలో కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి పల్లం రాజు ప్రారంభించారు. కర్నాటకలోని తులునాడును పాలించిన రాణి 'అబ్బక్క మహాదేవి' పేరును ఈ నౌకకు పెట్టారు.
- 2009-2011 మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో 281 చ.కి.మీ. అటవీ విస్తీర్ణం తగ్గిపోయినట్లు ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా (ఎఫ్‌ఎస్‌ఐ) తెలిపింది. దేశ వ్యాప్తంగా 367 చ.కి.మీ. అడవులు తరిగిపోయినట్లుగా ఎఫ్‌ఎస్‌ఐ నివేదిక తెలిపింది.
- చిత్తూరు జిల్లా చంద్రగిరి మండలంలోని 'కొటాల' గ్రామ పంచాయితీకి కేంద్రం 'గ్రామరత్న' అవార్డు లభించింది. 'భారత్ నిర్మాణ్' కార్యక్రమంలో భాగంగా పంచాయతీ అభివృద్ధిలో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు ఈ అవార్డు దక్కింది.
- పారిశుద్ధ్యంలో నిర్ణీత ప్రమాణాలు పాటిస్తున్నందుకు గాను రాష్ట్రానికి చెందిన 142 గ్రామ పంచాయతీలను కేంద్రం మార్చి 21న 'నిర్మల్ గ్రామ్ పురస్కార్-2011' తో సత్కరించింది. జిల్లాల వారీగా.. పశ్చిమ గోదావరి జిల్లాలో అత్యధికంగా 95 గ్రామపంచాయతీలు ఈ పురస్కారాలను అందుకున్నాయి. రాష్ట్రం తరపున పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు మండలం ఇసుకపట్ల పంగిడి మాజీ సర్పంచి వై.చంటమ్మ రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు.
- రాష్ట్రంలో పట్టణ జనాభా కంటే గ్రామీణ జనాభా రెట్టింపు ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో 5.63 కోట్ల మంది నివసిస్తుండగా.. పట్టణ ప్రాంతాల్లో 2.83 కోట్ల మంది నివాసం ఉంటున్నారు. గ్రామీణ జనాభాలో తూర్పుగోదావరి (36.36 లక్షలు), మహబూబ్ నగర్(34.45 లక్షలు) జిల్లాలు మొదటి రెండు స్థానాల్లో ఉన్నాయి. చివరి స్థానంలో రంగారెడ్డి (15.72 లక్షలు) జిల్లా ఉంది. పట్టణ జనాభా అతి తక్కువ ఉన్న జిల్లా శ్రీకాకుళం (4.36 లక్షలు). రాష్ట్రంలో 10 లక్షల జనాభా దాటిన నగరాలు.. హైదరాబాద్ (77.49 లక్షలు), వైజాగ్ (17.30 లక్షలు), విజయవాడ (14.91 లక్షలు). లక్ష జనాభా దాటిన పట్టణాల సంఖ్య: 46. పట్టణ జనాభా లక్షకు మించి ఉన్న శాసన సభ నియోజకవర్గాల సంఖ్య 13. నిజామాబాద్, విజయనగరం, శ్రీకాకుళం, ఖమ్మం, కరీంనగర్ జిల్లాల్లో పురు

షుల కంటే మహిళల జనాభా ఎక్కువగా ఉంది. కానీ కరీంనగర్ గ్రామీణ ప్రాంతాల్లో మహిళల కంటే పురుషుల సంఖ్య ఎక్కువగా ఉంది. 5.6 కోట్ల గ్రామీణ జనాభాలో 3 కోట్ల మంది అక్షరాస్యులు కాగా.. 2.8 కోట్ల మంది పట్టణ జనాభాలో 2 కోట్ల మంది అక్షరాస్యులు.

- ఆంధ్రప్రదేశ్‌కు 2012-13 సంవత్సరానికిగాను రూ.48,935 కోట్లతో కూడిన వార్షిక ప్రణాళికకు..ప్రణాళికా సంఘం ఏప్రిల్ 18న ఆమోదం తెలిపింది. ఇది 2011-12 వార్షిక ప్రణాళిక (రూ.43,000 కోట్లు)కంటే 13.8 శాతం ఎక్కువ.
- మహబూబ్‌నగర్‌లోని ప్రియదర్శిని జూరాల హైడ్రో-ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ వద్ద ఆంధ్రప్రదేశ్ పవర్ జనరేషన్ కార్పొరేషన్(ఏపీజెన్‌కో) ఏర్పాటు చేసిన మొదటి సౌర విద్యుత్ కేంద్రం ప్రారంభమైంది.
- మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ) జాతీయ అవార్డు విజయనగరం జిల్లాకు దక్కింది. ఈ పథకం అమల్లో రాష్ట్రంలోనే విజయనగరం మొదటి స్థానంలో నిలిచింది. ఈ పథకానికి సంబంధించి హర్యానా, రోహతక్ జిల్లాలోని బైన్‌సూర్‌కలాన్ ఉత్తమ గ్రామపంచాయితీగా ఎంపికైంది.
- ఆదిలాబాద్ జిల్లా, జన్నారం డివిజన్‌లోని కవ్వాల్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని 'టైగర్ రిజర్వ్ 'గా రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్10న నోటిఫై చేసింది. 892.33చదరపు కి.మీ. విస్తీర్ణం గల ఈ ప్రాంతం రాష్ట్రంలో రెండో పులుల సంరక్షణ కేంద్రం. దేశంలో 42వది. రాష్ట్రంలో ప్రస్తుతం శ్రీశైలంలో పులుల సంరక్షణ కేంద్రం ఉంది.
- ఎన్టీఆర్ ఆరో జాతీయ సాహితీ పురస్కారానికి తమిళ సాహితీవేత్త అశోకమిత్రన్ ఎంపికయ్యారు.
- ప్రాణహిత-చేవెళ్ల సుజల స్రవంతి ప్రాజెక్టుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రల మధ్య అంతర్రాష్ట్ర ఒప్పందం న్యూఢిల్లీలో కుదిరింది. దీని ప్రకారం ప్రాజెక్టు కోసం అంతర్రాష్ట్ర బోర్డును ఏర్పాటు చేస్తారు. ఈ ప్రాజెక్టు ద్వారా తెలంగాణ ప్రాంతంలోని ఏడు జిల్లాల్లో 16,40,000 ఏకరాలకు సాగునీరందుతుంది. దీంతోపాటు ప్రాజెక్టు పరిధిలోని గ్రామాలు, హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలకు తాగు నీరు, పరిశ్రమలకు అవసరమైన నీరు కూడా లభిస్తుంది.